# ‘తెలంగాణపురం’ ప్రస్తావన ఏ శాసనంలో కనిపిస్తుంది?

## తెలంగాణ చరిత్ర

1. తిలంగ, తిలింగా శబ్దాలు ఏ పురాణాల్లో ప్రస్తావించబడ్డాయి?
   1) మత్స్య, వాయు పురాణాలు 2) గ్రంథాలు
   3) వేదాలు 4) ఏదీకాదు
2. తెలుగువారు మెసపటోమియాకు ఎప్పుడు వలస వెళ్లినట్లు తెలుస్తోంది?
   1) క్రీ.పూ.4 వేల ఏండ్ల క్రితం
   2) క్రీ.పూ.2 వేల ఏండ్ల క్రితం
   3) క్రీ.పూ.3 వేల ఏండ్ల క్రితం 4) ఏదీకాదు
3. క్రీ.పూ. నాటి మహాజనపదాల్లో ఒకటైన అస్సక మహాజనపదం ఏయే నదుల మధ్య విస్తరించి ఉన్నట్లు తెలుస్తోంది?
   1) ప్రాణహిత, మూసీ 2) కృష్ణా, తుంగభద్ర
   3) పాలేరు, డిండి 4) గోదావరి, మంజీరా
4. బర్మాలోని తెలుగుజాతిగా పిలువబడిన జాతి?
   1) తమిళ 2) గుజరాతీ
   3) తలైంగు 4) కన్నడ
5. గ్రీకు శాస్త్రజ్ఞుడు టాలమీ తన గ్రంథంలో వాడిన పదం?
   1) తిలింగ 2) తెలింగ
   3) టెలింగాన్ 4) ఏదీకాదు
6. 5వ శతాబ్దం నాటి జైన వాఙ్మయంలోని ‘తెలివాహ’, ‘తేల్‌నది’ ప్రయోగాలు దేన్ని తెలుపుతున్నాయి?
   1) తెలుగు శబ్దం ప్రాచీనత 2) తెలుగు శబ్దం ప్రాధాన్యత
   3) తెలుగు శబ్దం వివరణ 4) ఏదీకాదు
7. ఇరాక్‌లోని కిర్కుక్ పట్టణం సమాధులు తెలంగాణ రాష్ట్రంలోని ఏ ప్రాంత సమాధులను పోలి ఉన్నాయి?
   1) సిరిసిల్ల పరిసర ప్రాంతాలు
   2) మెదక్ ప్రాంతంలోని మెగా లిథిక్ సమాధులు
   3) చిలుకూరు పరిసర ప్రాంతాలు 4) ఏదీకాదు
8. తెలివాహ అనేది ఏ నది పేరు?
   1) గోదావరి 2) తుంగభద్ర
   3) మంజీర 4) ప్రాణహిత
9. తెలివాహ నదీ తీరంలోని తెలంగాణ జిల్లాల నుంచి తెలుగువారు గోదావరి లోయగుండా బంగాళాఖాతం చేరి, పాండిచ్చేరి, సింహళం మీదుగా అరేబియా సముద్ర మార్గం ద్వారా ఏ ప్రాంతానికి వలస వెళ్లినట్లు తెలుస్తోంది?
   1) మొహంజోదారో
   2) మెసపటోమియా (నేటి గల్ఫ్ ప్రాంతాలు)
   3) సింధూలోయలోని ప్రాంతాలు 4) ఏదీకాదు
10. బుద్ధుడికి పూర్వమే తెలుగువారు సువర్ణభూమి అనబడే దక్షిణ బర్మాకు వలసపోయి రాజ్యాలు స్థాపించినట్లు తెలిపే గాథలు?
    1) పెరూ దేశపు గాథలు 2) చిలీ దేశపు గాథలు
    3) బ్రెజిల్ దేశపు గాథలు 4) పైవన్నీ
11. తలైంగుల ‘మన్’ భాషా లిపి దేన్ని పోలి ఉన్నట్లు పరిశోధకులు కనుగొన్నారు?
    1) ప్రాచీన ఉర్దూ 2) ప్రాచీన మలయాళ
    3) ప్రాచీన తెలుగు కన్నడ 4) ఏదీకాదు
12. బర్మా దేశంలోని తలైంగు జాతివారి నివాస భూమి తెలుంగు, తెలుగు దేశంగా వ్యవహరించినట్లు తెలిపినది?
    1) ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం 2) ఆచార్య ఖండవల్లి
    3) లక్ష్మీరంజనం 4) ఏదీకాదు
13. 5వ శతాబ్దం నాటి జైన వాఙ్మయంలో ఆంధ్ర, అంధక శబ్దాలతోపాటు గోచరించే మరో పదం?
    1) తెలింగ 2) తైలింగ 3) తెలవాహ 4) ఏదీకాదు
14. సెరివణిజ జాతక కథ, జైన బృహత్కల్ప భాష్యాలలో తెలివాహ (తేల్) నదీతీరంలోని అంధకుల రాజధానిగా పేర్కొన్న నగరం?
    1) అంధకపురం 2) జఫర్‌ఘడ్
    3) బోధన్ 4) ఏదీకాదు



15. తెలివాహ అంటే అర్థం?
    1) కృష్ణా నది 2) తెల్లని నది (గోదావరి)
    3) మంజీర నది 4) పైవన్నీ
16. బౌద్ధ జాతక కథల్లో కృష్ణానదిని ఏమని పిలిచేవారు?
    1) తెల్లని నది 2) ప్రాణహిత
    3) కణ్ణబెణ్ణ (నల్లని నది) 4) పైవన్నీ
17. కణ్ణబెణ్ణ ప్రసక్తి ఏ శాసనంలో కనిపిస్తుంది?
    1) మొదటి శాతకర్ణి భార్య నాగానిక వేయించిన నానాఘాట్ శాసనంలో
    2) రెండో శాతకర్ణి వేయించిన నానాఘాట్ శాసనంలో
    3) నాసిక్ శాసనం 4) ఏదీకాదు
18. ప్రాచీన తమిళ వ్యాకరణ గ్రంథమైన ‘తొల్కప్పియం’కు తెయ్‌వచ్చియార్ రాసిన వ్యాఖ్యానంలో దేశీయ వాచకంగా కనిపించేది?
    1) తెలింగం 2) తిలింగ 3) తెలుంగు 4) పైవన్నీ
19. 5వ శతాబ్దం నాటి తమిళ గ్రంథం ‘అగత్తియం’లో కనిపించే పదం?
    1) తెలింగ 2) తిలింగ
    3) తెలంగన 4) తెలుంగం
20. శాతవాహన రాజ్య స్థాపకుడెవరు?
    1) శ్రీముఖుడు 2) శ్రీనాథుడు
    3) ఇంద్రవర్మ 4) పైఅందరూ
21. త్రిలింగమే తెలంగాణమని వ్యాప్తిలోకి తెచ్చినది?
    1) అల్లసాని పెద్దన, ఇంద్రవర్మ
    2) విన్నకోట పెద్దన, కాకునూరి అప్పకవి
    3) శ్రీకృష్ణ దేవరాయలు, శ్రీనాథుడు 4) ఏదీకాదు
22. గ్రీకు భూగోళ శాస్త్రజ్ఞుడు (క్రీ.శ.150) టాలెమీ పేర్కొన్న ‘టెలింగాన్ (ట్రిలింగాన్)’ను దేనికి ప్రాచీన రూపంగా చెప్పవచ్చు?
    1) ఆంధ్ర శబ్దానికి 2) తమిళ శబ్దానికి
    3) తెలంగాణ శబ్దానికి 4) పైవన్నీ
23. తిలింగాణనే కాలక్రమంగా లోక వ్యవహారంలో తిలింగానా, తెలంగాణగా మారిందని పేర్కొన్న ప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు?
    1) మల్లంపల్లి సోమశేఖర శర్మ 2) సోమనాథుడు
    3) మల్లికార్జునుడు 4) పైవన్నీ
24. శాతవాహనుల మొదటి చక్రవర్తి శ్రీముఖుని నాణేలు ఎక్కడ లభించాయి?
    1) నల్లగొండ జిల్లా పాలకొండ
    2) కరీంనగర్ జిల్లా కోటిలింగాల
    3) కొలనుపాకలోని కల్వచెడు 4) ఏదీకాదు
25. కోటి లింగాల దేనిగా భావించబడుతోంది?
    1) ఆర్యుల రాజధాని 2) ఆంధ్రుల రాజధాని
    3) శాతవాహనుల తొలిరాజధాని 4) ఏదీకాదు
26. ‘తెలంగాణపురం’ ప్రస్తావన ఏ శాసనంలో కనిపిస్తోంది?
    1) మెదక్ జిల్లా తెల్లాపూర్‌లో లభించిన శాసనంలో
    2) మెదక్ జిల్లాలోని పొట్లచెరువు శాసనంలో లో
    3) వరంగల్ జిల్లా కొరవి ప్రాంతంలోని శాసనంలో
    4) సిరిసిల్ల ప్రాంతంలోని శాసనంలో
27. ఐతరేయ బ్రాహ్మణంలో ‘ఆంధ్ర’ అనే పదాన్ని దేనిపరంగా ఉపయోగించారు?
    1) మతపరంగా 2) భాషపరంగా
    3) జాతిపరంగా 4) పైవన్నీ
28. బౌద్ధ సాహిత్యంలో ఆంధ్రదేశాన్ని ఏ పేర్లతో పేర్కొన్నారు?
    1) మంజీర, వజ్రదేశం, నాగభూమి
    2) వజ్రదేశం, నాగభూమి
    3) నాగభూమి 4) మంజీర
29. ఆంధ్రదేశానికి పర్యాయపదంగా వాడబడుతున్నది?
    1) తెలింగ దేశం 2) త్రిలింగ దేశం
    3) తెలుంగ దేశం 4) పైవన్నీ
30. ఆంధ్రదేశాన్ని త్రిలింగ దేశం అని వర్ణించినవారు?
    1) శ్రీకృష్ణదేవరాయ ఆస్థాన కవి అల్లసాని పెద్దన
    2) ధూర్జటి
    3) ప్రతాపరుద్రుని ఆస్థాన కవి విద్యానాథుడు
    4) ఏదీకాదు
31. మధ్య ఆసియాలోని చక్షునది తీరంలో ఆంధ్రులు నివసించేవారని తెలిపే పురాణాలు?
    1) వాయు, బ్రహ్మాండ పురాణాలు
    2) వాయు పురాణం
    3) బ్రహ్మాండ పురాణం 4) పైవన్నీ
32. బౌద్ధ వాఙ్మయం, సింహళ, నయాము దేశ వాఙ్మయాల్లో కృష్ణానది ప్రాంతాన్ని ఎలా వర్ణించారు?
    1) అస్సక 2) నాగభూమి 3) విదర్భ 4) పైవన్నీ
33. నాగలోకంగా ప్రసిద్ధి చెందినది?
    1) అశ్మిక 2) పైరాన్ 3) సింహళం 4) ఏదీకాదు
34. నాగజాతి నిర్మూలనకు సర్పయాగం చేసినవారు?
    1) జనమేజయుడు 2) సామ్రాట్
    3) విరాట్ 4) ఏదీకాదు
35. ఆంధ్రులు భిన్న జాతుల సమ్మేళనమని తెలిపే ‘ఆంధ్రాశ్చబహవః’ అనే పదం ఏ గ్రంథంలోనిది?
    1) రామాయణం 2) మహాభారతం
    3) మహాభాగవతం 4) పైవన్నీ
36. శాతవాహనుడు యక్షుని కుమారుడని తెలిపేది?
    1) కథా సరిత్సాగరం 2) సరిత్సాగరం
    3) అస్సక జాతకం 4) ఏదీకాదు
37. ఆంధ్రదేశాన్ని త్రిలింగ దేశమని పిలువడానికి కారణం?
    1) శ్రీశైలం, ద్రాక్షారామం అనే శైవ క్షేత్రాల మధ్య విస్తరించి ఉండటం
    2) శ్రీశైలం, ద్రాక్షారామం, కాళేశ్వరం అనే మూడు శైవ క్షేత్రాల మధ్య విస్తరించి ఉండటం
    3) కాళేశ్వరం, ద్రాక్షారామం అనే శైవ క్షేత్రాల మధ్య విస్తరించి ఉండటం
    4) ఏదీకాదు
38. తెలుగు శబ్దానికి కారణంగా భావిస్తున్న జాతి?
    1) తెలగ 2) తెలింగ 3) తెనగ 4) ఏదీకాదు
39. తెలగలు అనే అనార్యజాతి నివసించే ప్రాంతం?
    1) ఆంధ్ర 2) తెలంగాణ
    3) తెలంగాణం 4) ఏదీకాదు
40. క్రీ.పూ.700 నాటికి కొన్ని ఆంధ్ర గణాలు యమునాతీరంలోని సాల్వ దేశంలో ఉండేవని తెలిపే గాథ?
    1) ఆవస్తంబ రుషి గాథ 2) సెరివణిజ జాతక గాథ
    3) పెరూదేశపు గాథలు 4) ఏదీకాదు
41. ఆంధ్రులు తేల్ నదీతీరంలో అంధకపురం నిర్మించినట్లు తెలిపే గాథ?
    1) అవస్తంబ రుషి గాథ 2) సెరివణిజ జాతక గాథ
    3) బౌద్ధ జాతక గాథ 4) ఏదీకాదు
42. తెనుగు అనే మాటకు అర్థంగా భావించబడుతున్నది?
    1) దక్షిణ దిక్కుగా తిరుగువారు లేదా ప్రయాణం చేయువారు
    2) ఉత్తర దిక్కుగా తిరుగువారు
    3) తూర్పు దిక్కుగా ప్రయాణించువారు
    4) పైవారందరూ
43. ‘త్రిలింగ’ పదమే తెలుగుగా మారిందన్న అభిప్రాయానికి ఆమోదముద్ర వేసిన ‘కావ్యాలంకార చూడామణి’ గ్రంథ కర్త ఎవరు?
    1) అల్లసాని పెద్దన 2) కాకునూరి అప్పకవి
    3) విన్నకోట పెద్దన్న 4) పైవారందరూ
44. తొలి తెలుగు మాట?
    1) నాగబు 2) అశ్మిక 3) తెలవాహ 4) పైవన్నీ
45. ‘ఆంధ్ర’, ‘తెనుగు’, ‘తెలుగు’ పదాల్లో అతి ప్రాచీనమైనది?
    1) ఆంధ్ర (క్రీ.శ.2వ శతాబ్దం)
    2) తెనుగు (క్రీ.శ.5వ శతాబ్దం)
    3) తెలుగు (10వ శతాబ్దం) 4) ఏదీకాదు
46. బౌద్ధ, జైన గ్రంథాల్లో ఆంధ్రదేశంగా పేర్కొన్న ప్రాంతాలు?
    1) అశ్మక (అస్సక), ముళక (ముల్లక) ప్రాంతాలు
    2) అశ్మక (అస్సక) 3) ముళక (ముల్లక)
    4) ఏదీకాదు
47. చరిత్ర పరిశోధకులు ఏ ప్రాంతాన్ని అశ్మక దేశంగా పరిగణిస్తున్నారు?
    1) వరంగల్ జిల్లా పరిసరాలు
    2) మెదక్ జిల్లా పరిసరాలు
    3) నల్లగొండ జిల్లా పరిసరాలు
    4) నిజామాబాద్, కరీంనగర్ జిల్లా పరిసరాలు
48. నిజామాబాద్ జిల్లాలోని బోధన్‌ను ఏ పేర్లతో వ్యవహరించారు?
    1) అశ్మక రాజధాని పోధన్, పొదన్యపురం
    2) ములక రాజధాని పైరాన్
    3) బోధన్ 4) ఏదీకాదు
49. తెలంగాణ ప్రాంతాన్ని సూచించే బౌద్ధ వాఙ్మయంలోని పదాలు?
    1) పొదనవాడు (బోధన్) 2) లంబులికె (చిలుకూరు)
    3) మంజీరికా దేశం (మెదక్), నాగభూమి (మహబూబ్‌నగర్)
    4) ఏదీకాదు

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1-1, | 2-2, | 3-4, | 4-3, | 5-3, |
| 6-1, | 7-2, | 8-1, | 9-2, | 10-1, |
| 11-3, | 12-1, | 13-3, | 14-1, | 15-2, |
| 16-3, | 17-1, | 18-1, | 19-4, | 20-1, |
| 21-2, | 22-3, | 23-1, | 24-2, | 25-3 |
| 26-1, | 27-3, | 28-1, | 29-2, | 30-3, |
| 31-1, | 32-2, | 33-3, | 34-1, | 35-2 |
| 36-1, | 37-2, | 38-1, | 39-3, | 40-1, |
| 41-2, | 42-1, | 43-3, | 44-1 | 45-2, |
| 46-1, | 47-4, | 48-1, | 49-3, | |